# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 113 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 21 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ భేటీ

### నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

### ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)

తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు.

# 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

### "సర్పంచ్" ఫలితాలపై పీసీసీ సమీక్ష.. 18 మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్..

### సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)

18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. రెబల్స్‌ను ఎందుకు బుజ్జగించలేదు.. సొంత బంధువులకు టికెట్ ఇప్పించేందుకు పార్టీకి నష్టం చేశారని పీసీసీ తేల్చింది. దీంతో అగ్రనాయకులు ఎమ్మెల్యేలకు అక్షింతలు వేశారు. ఈ ఘటన మరోసారి రిపీట్ అయ్యిందంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పాలమూరు ఎమ్మెల్యేలపై కూడా అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల పనితీరుపై దాదాపు రెండు, మూడు రోజులుగా సమీక్ష జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. డిసెంబర్ 18న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత ఫలితాలు సాధించిందని.. 2029 లో కూడా ఈ తీర్పు రిపీట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు.. ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు



జరిగాయన్నారు. ప్రజలు సంపూర్ణ విశ్వాసం ప్రదర్శించారు.. అభినందించారన్నారు. 12,702 గ్రామ పంచాయతీల్లో మొత్తం 8,335 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ గెలిచింది. బీఆర్ఎస్, బీజేపీ ఒక కూటమిగా పోటీ చేశారన్నారు. 4221 సర్పంచ్ లను బీజేపీ బీఆర్ఎస్ కూటమి గెలుచుకుందన్నారు. 33 శాతం గెలుచుకున్నారని తెలిపారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని సీఎం రేవంత్ తెలిపారు. కంటోన్మెంట్.. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ను ఆశీర్వదించారు. 94 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 87 నియోజక వర్గాల్లో మెజారిటీ సాధించిందని కొనియాడారు..




# జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే

### ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

### లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది

### తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# మాకు ఏపీనే స్ఫూర్తి

### విశాఖ పర్యటనలో బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు


విశాఖ డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)



ఏపీ అభివృద్ధిని చూశాక తెలంగాణ ప్రజల్లో ఆలోచన మొదలైందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. విశాఖ పార్క్ హెూటల్ సర్కిల్ వద్ద వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరిస్తుందని తెలిపారు. వైజాగ్‌కు వస్తే బీపీ, షుగర్ ఎగిరిపోతాయని చెప్పారు. సముద్రమంతా విశాల హృదయం వైజాగ్ వాసుల సొంతమన్నారు. ప్రేమకు తీరం, పోరాటానికి పునాది వైజాగ్ అని పేర్కొన్నారు. అందాలకే కాదని. పోరాటాలకు విశాఖ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. నేవీకి బలమని పరిశ్రమలకు ..మిగతా 2లో

# టీఎంసీ అభివృద్ధిని అడ్డుకోవద్దు..

### బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా ప్రసంగించిన మోడీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)


పొగమంచు కారణంగా ప్రధాని మోడీ హెలికాప్టర్ ప్రయాణం ఆగిపోయింది. మోడీ శనివారం నాడియా జిల్లాలోని తాహెర్‌పూర్‌కు వెళ్లాల్సి ఉంది. హైవే ప్రాజెక్టులను ప్రారంభించి.. అనంతరం బీజేపీ పరివర్తన్ సంకల్ప సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ తిరిగి కోల్‌కతాలో ల్యాండ్ అయిపోయింది. దీంతో బీజేపీ పరివర్తన్ సంకల్ప సభను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌పై మోడీ ధ్వజమెత్తారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం అక్రమ వలసదారులను కాపాడుతోందని ఆరోపించారు. చొరబాటుదారులకు మద్దతు ఇస్తుందని.. అందుకే వారంతా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%వా×=%) ను వ్యతిరేకిస్తున్నారన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తృణమూల్ కాంగ్రెస్ తనను.. బీజేపీని ఎంతగానైనా వ్యతిరేకించండి.. కానీ బెంగాల్ పురోగతిని ఆపొద్దని కోరారు. రాష్ట్రంలో పాలక వర్గం అభివృద్ధి పనులను అడ్డుకుంటుందని మోడీ ఆరోపించారు. ఇటీవలే ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ సర్వే చేపట్టింది. దాదాపు 58 లక్షల ఓట్లను ఈసీ తొలగించింది. వచ్చే ఏడాది ప్రారంభంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల జరగనున్నాయి.

# రైలు ఢీకొని 7 ఏనుగులు మృతి

### పట్టాలు తప్పిన బోగీలు

### ఏనుగుల మందును ఢీకొట్టిన ఎక్స్‌ప్రెస్

### దర్యాప్తు చేపట్టిన అధికారులు





న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)

అసోంలో ఏనుగుల గుంపును సైరాంగ్ నుంచి దిల్లీ బయల్దేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడు ఏనుగులు మృతి చెందగా, ఒకటి గాయపడిందని అధికారులు తెలిపారు. ప్రమాదం ధాటికి రైలు ఇంజిన్‌తో పాటు ఐదు బోగీలు పట్టాలు తప్పినట్లు పేర్కొన్నారు. అయితే, ప్రయాణికులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

శనివారం తెల్లవారుజామున 2:17 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు నార్త్‌ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే అధికార ప్రతినిధి వెల్లడించారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలోని రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని చెప్పారు.

# రైజింగ్ కాదు ఫ్లయింగ్ సీఎం..

### రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు సెటైర్లు

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)

రాజకీయాల్లో అబద్ధాలు ఆడటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోబెల్ ప్రైజ్ ఇవ్వాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేసులు, డబ్బు, గుండాయిజం ప్రయోగించినా బీఆర్ఎస్ 40 శాతం 4 వేలకుపైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకుని తన సత్తా చాటిందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ల సన్మాన కార్యక్రమానికి ఇవాళ ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ఎరువుల కోసం గోసపడుతుంటే రేవంత్ రెడ్డి యాప్‌లు, మ్యాప్‌ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం, ఎమ్మెల్యేలకు లేని చెక్ పవర్ ఒక్క గ్రామ సర్పంచ్‌కే ఉందని అందువల్ల ధైర్యంగా పనిచేయండని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి మనుమడి సోకుల కోసం 100 కోట్లతో ఫుట్‌బాల్ మ్యాచ్‌లు ఆడిస్తారా అని నిలదీశారు. ఓడిపోతామనే భయంతోనే రేవంత్ రెడ్డి కోపరేటివ్ ఎన్నికలు పెట్టడం లేదని,రేవంత్ రెడ్డి రైజింగ్ సీఎం కాదు, ఢిల్లీకి హైదరాబాద్‌కు చక్కర్లు కొట్టే ఫ్లయింగ్ సీఎం అని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలంలో మిగిలిన మూడేళ్లు కేసీఆర్ ప్రభుత్వంలోనే ఉంటారు. మీ పనుల బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాయని.. కారు జోరు కాంగ్రెస్ బేజారు అయిందన్నారు. ఎప్పుడైనా లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీ 90 శాతం గెలిస్తే పది శాతం ప్రతిపక్ష పార్టీలు గెలుస్తాయి. కానీ బీఆర్ఎస్ 40 శాతం అంటే 4వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలిచింది.



సంగారెడ్డిలో 34 సర్పంచులు గెలిస్తే అందులో 27 గెలిచామని రేవంత్ రెడ్డి చెప్తున్నాడు. బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచులను కూడా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఖాతాలో వేసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 శాతంలోపే సర్పంచులు గెలిస్తే 66 గెలిచామని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కాంగ్రెస్ 10, 12 స్థానాలకు మించి గెలవదన్నారు. ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ కావాలని ఎదురుచూస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి.. ఎప్పుడైనా నీ మొహానికి వ్యవసాయం చేసావా? రైతుల కష్టం మీకు తెలుసా? కేసీఆర్ హయాంలో కరెంటు ఫుల్లు. నీళ్లు ఫుల్లు. ఎరువులు ఫుల్లు. రేవంత్ రెడ్డి వచ్చాక రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారు, కరెంటు 14 గంటలు కూడా రావడం లేదు, ఎరువుల కోసం లైన్‌లో నిలబడి నిలబడి గోసపడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎరువుల లారీలను ఊర్లకే పంపి రైతులకు అందిస్తే, రేవంత్ రెడ్డి వచ్చాక ఎరువుల కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందన్నారు.



# బీజేపీలో చేరిన ప్రముఖ నటి ఆమని

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)

టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ అరంగేట్రం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు సమక్షంలో ఆమె పార్టీలో చేరారు. రాంచందర్‌రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్‌వేపై

# మూడు కార్లు ఢీ, స్తంభించిన ట్రాఫిక్




టోయోటో కారు



ధ్వంసమైన కియా కారు



స్తంభించిన ట్రాఫిక్

బుద్వేల్, డిసెంబరు 20(నమస్తే ఉదయం) : పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పై శనివారం మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది . వివరాలు ఈ విధంగా ఉన్నాయి..... మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తున్న టొయోటా కారు పిల్లర్ నెంబర్ 248 పైన డివైడర్ ను ఢీ కొని ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్తున్న కియా కారు ను ఢీ కొట్టింది. కియా కారు వెనకాల వస్తున్న మరో కారు కియా కారు ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఉదయం 10:20 నిమిషాల నుంచి 11:30 గంటల వరకు ట్రాఫిక్ స్తంభించి పోవడంతో అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు , పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పైన ప్రయాణిస్తున్న వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూట్ కమిషనర్ బి సురేందర్ రెడ్డి వాహన దారులు ఇబ్బందులు పడకుండ ట్రాఫిక్ ను క్లియర్ చేయడం కోసం దగ్గరుండి పనిచేశారు.



## మాకు ఏపీనే స్ఫూర్తి

మొదటి పేజీ తరువాయి...

ద్వారమని, విద్యకు కేంద్రమని, స్మృతికి నిలయమని విశాఖ నగరం అని కొనియాడారు. విశాఖ అభివృద్ధి చెందితే దేశమంతా ఫలాలు అందుతాయని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీకి కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్నారు. అవినీతి కాంగ్రెస్ విషవృక్షాన్ని సముద్రంలో విసిరేసిన ఏపీకి హ్యాట్సాఫ్ అని బండిసంజయ్ చెప్పారు. తెలంగాణ బీజేపీకి ఏపీనే స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ కాంగ్రెస్‌ను నామరూపాల్లేకుండా కూకటివేళ్లతో పెకిలిస్తామన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్‌ను స్థాపిస్తామని బండి సంజయ్ దీమా వ్యక్తం చేశారు.



అయ్యప్ప పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

## కఠోరమైన దీక్షలో అయ్యప్ప పూజలు చేయడం అమోఘం

### మందముల పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్, మల్లాపూర్ డివిజన్ ) డిసెంబర్ 20 ( నమస్తే ఉదయం):**

కఠోరమైన దీక్షలో అయ్యప్ప స్వామి కొనసాగడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్ కేఎల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో అరుణోదయ కలసాంస్కృతిక వేదిక వారి ఆధ్వర్యంలో 16వ అయ్యప్ప మహా పడి పూజా మహోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప అనుగ్రహంతో నే కటోరమైన దీక్షలో అయ్యప్ప స్వాములు దీక్షలు చేయడం అభినందనీయమని అయ్యప్ప భక్తులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కళా సంస్కారిక వేదిక అధ్యక్షులు సి.రాధాకృష్ణన్, కార్యదర్శి సునీష్ జాకోబ్, కోశాధికారి ఎం.బిజూ కుమార్, మాణి, వెంకట్, కేఎల్ రెడ్డి నగర్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ నాయకులు వి ఎస్ ప్రకాష్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్, ఎస్ వి కిట్టు, దంతూరి రాజు గౌడ్, నెమలికొండ సునీల్ రెడ్డి, కోయగూర బాలరాజ్, శ్రీనివాస్, కే రాజేష్, రుపేందర్ రెడ్డి, కే .సురేష్, ఎం.జయంత్ గౌడ్, వంగవీటి ప్రిన్సు, వినీష్ యాదవ్, స్థానికులు మరియు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రులు పట్నం మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి

## పేదింటి అడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కళ్యాణ లక్ష్మీ పథకం

### మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 20 ( నమస్తే ఉదయం ):- పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కళ్యాణ్ లక్ష్మి పథకం అని చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, తోటకూర వజ్రెష్ యాదవ్ లు అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్య క్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఎంతో భరోసానిస్తున్నాయని అన్నారు. శనివారం ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని శివారెడ్డిగూడా బంధన్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి ఘట్కేసర్, కీసర, శామీర్పేట్, మేడ్చల్ మండలాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లు సంయుక్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల్లో పెళ్లి ఖర్చుల భారం తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ సభ్యులు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ మేయర్లు, చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బాలానగర్‌లో ఘనంగా ముదిరాజ్ జెండా పండుగ

### ముదిరాజ్ లు అందరూ ఏకతాటిపై ఉండి ఐక్యతను చాటుకోవాలి

### బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్

కూకట్ పల్లి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ బస్తి దగ్గర ముదిరాజ్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకతాటిపై ఉండి ప్రతి రంగాలలో ముదిరాజులు అగ్రస్థానంలో ఉండాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజుల ఐక్యత చాటి రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలని అన్నారు. ముదిరాజులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పోరాడుతానని ఆకుల నరేందర్ తెలిపారు.



## గౌతమి నగర్ కాలనీలో సమస్యలపై అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలసి కాలనీ లో పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, జలమండలి మేనేజర్ విలియమ్స్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సూపర్వైజర్ నరేంద్ర, సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు జరుపుకోవడం హర్షినియం

### గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం)**



శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ క్రీస్తు అపొస్తులీక్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పాస్టర్లు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయుకులు, చర్చ్ పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున నగర్ కాలనీకి మౌలిక వసతుల కల్పనకు కృషి

### రూ.20 లక్షల నిధులతో నాగార్జున కాలనీలో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్

కూకట్ పల్లి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) నాగార్జున నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ లో గతంలో చిన్న వర్షానికి కూడా కాలనీ జలమయం అయ్యేదని దానికి ముందు ప్రణాళికగా బద్దంగా గౌతమ్ నగర్ పైనుండి, ఎయిర్పోర్ట్ రోడ్డు నుండి వచ్చే వర్షపు నీరు ట్రెంచ్ ఏర్పాటు చేసి డైవర్షన్ చేయడం వలన 40% సమస్య పరిష్కరించబడిందని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలియజేశారు. ఆ తర్వాత గౌతమ్ నగర్ కి నాగార్జున కాలనీకి నాలుగు ఫీట్ల డౌన్ ఉండడంతో వర్షం వచ్చినప్పుడు వరద నీరు చేరి ఇళ్లలోకి నీరు చేరి సమస్య వస్తున్నందున కార్పొరేటర్ గతంలో అధికారులతో పర్యటించి రూ.20 లక్షల జిహెచ్ఎంసి నిధులు మంజూరు చేయించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణ సహకారంతో రోడ్డు పనులు ప్రారంభించారు. మూడున్నర నుంచి 4 ఫీట్ల ఎత్తు పెంచడంతో గతం లో వరద వచ్చినప్పటికీ ముంపు గురి



కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాగార్జున కాలనీలో అన్ని పనులు పూర్తి చేసినందుకు కాలనీవాసులు కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సత్యనారాయణ యాదవ్, సలావుద్దీన్, మాణిక్యం, ఖలీమ్, ఖలీల్, అస్లాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ సమగ్ర వృద్ధి చేస్తాం



ఇందిరానగర్ లో రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

**బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్, రామంతాపూర్ ) డిసెంబర్ 20 ( నమస్తే ఉదయం ):- రామంతపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రామంతపూర్ డివిజన్ ఇంద్ర నగర్ లో రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావులు కలిసి భూమి పూజ చేశారు. శనివారం రామంతపూర్ లోని ఇంద్ర నగర్ లో 57 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... రామంతపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. రామంతపూర్ డివిజన్ పరిధి ఇంద్రానగర్లో 57 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బొంతు శ్రీదేవి

# అయ్యప్ప పూజలు చేయడం వల్ల సకల దోషాలు తొలగుతాయి: బొంతు శ్రీదేవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్ ) డిసెంబర్ 20 ( నమస్తే ఉదయం ):- అయ్యప్ప పూజలు చేయడం వలన సకల దోషాలు పెరుగుతాయని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్లో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం అయ్యప్ప భక్తులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయ్యప్ప పూజలు చేయడం వలన సకల దోషాలు జరుగుతాయని అన్నారు. అయ్యప్ప స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేసే భాగ్యం లభించిందన్నారు . అనంతరం పూజలో పాల్గొన్న భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యతను మరింత బలపరిచిందని ఆమె తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప భక్తులతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్‌బిఐ జీవిత భీమాతో కుటుంబాలకు ఆసరా

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(నమస్తే ఉదయం) ఎస్ బి ఐ లైఫ్ జీవిత భీమాతో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆసరా, ఆర్థిక భరోసా లభిస్తుందని ఎస్ బి ఐ లైఫ్ మేనేజర్ జయనాత్ రెడ్డి అన్నారు. గద్వాలలోని రెండో రైల్వే గేట్ కాలనికి చెందిన అశోక్ (50) ఆరు నెలల కిందట ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ ప్లాటినా సుప్రీం పాలసీ తీసుకున్నారు. మొదటి ప్రీమియం రూ. 1,90,000 చెల్లించిన అశోక్ మూడు నెలల కిందట అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శనివారం మృతుడి భార్య, నామినీ అయిన సరస్వతికి బీమా డబ్బులు రూ. 20,52,000 విలువైన చెక్కును ఎస్బిఐ లైఫ్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా జయనాత్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో ప్రజలకు మేలు చేసే ఎన్నో పాలసీలు ఉన్నాయని, అనుకోని పరిస్థితుల్లో కుటుంబ యజమాని మృతి చెందితే ఆయా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమ పేరిట జీవిత బీమా తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. కేవలం మృతి చెందితేనే కాక తమ పిల్లల చదువు, పెళ్లిళ్లు, ఇతరత్రా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కూడా ఎస్బిఐ లైఫ్ లో పెట్టుబడి గాను పొదుపు చేసుకోవచ్చన్నారు. కస్టమర్లకు భవిష్యత్తులో మంచి రాబడులు వచ్చేలా తమ కంపెనీ ప్లాన్లను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. అనుకోని పరిస్థితుల్లో ఇంటి యజమాని మరణిస్తే ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ప్రజలు పెద్ద ఎత్తున %వాదీ× శ్రీఅటవ% పాలసీలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ వెంకటేష్, అడ్వైజర్ వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంఈఓ విష్ణుమూర్తి

# ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య

**లింగాల ఘనపురం మండల ఎంఈఓ విష్ణుమూర్తి**

**విద్యార్థులకు క్రీడా దుస్తులను ఉచితంగా అందచేసిన హెచ్ఎం వెంకటేశ్వర్లు రెడ్డి**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) :**

ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని లింగాల ఘనపురం మండల ఎంఈఓ విష్ణుమూర్తి అన్నారు. శనివారం జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో గల హరిజన కాలనీ పాఠశాల కుందారంలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యేరువ వెంకటేశ్వర్ రెడ్డి తన స్వంత ఖర్చులతో 18వేల రూపాయల విలువ చేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగాల ఘనపురం మండల ఎంఈఓ విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జడ్పిహెచ్ఎస్) హెచ్ఎం రవి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ధృడ సంకల్పం తో భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందన్నారు. సిపిఎస్ హెచ్ఎం మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ కలిగి, విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించి, భవిష్యత్లో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ పార్వతి, ఉపాధ్యాయులు అనురాధ, వసుంధర, సంపూర్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేపటి గ్రీవెన్స్ రద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(నమస్తే ఉదయం):ఈ నెల 22 న (రేపు) అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగే మొదటి సమావేశం లో భాగం గా, సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలిసి ఉంటుందన్నారు. అందువల్ల ఈ నెల 22 న జరగాలిసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.



# యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

కేటిదొడ్డి, డిసెంబర్20 (నమస్తే ఉదయం)ఇప్పటి నుంచి బుకింగ్ యాప్ ద్వారానే యూరియాను కొనుగోలు చేయాలని కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్దన్ రెడ్డి అన్నారు. శనివారం కేటిదొడ్డి మండల పరిధిలోని చింతలకుంట, కుచినెర్ల గ్రామాలలో రైతులకు యూరియా,ఫెర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ పై మండల ఏఓ రాజవర్దన్ రెడ్డి ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రాజవర్దన్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా, రైతులు తమ ఇంటి నుండే స్మార్ట్ ఫోన్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు. యాప్ లో పట్టాదార్ పాసుపుస్తకం నెంబర్ లేదా ఆధార్ నెంబర్ నమోదు చేయగానే ఓటీపీ వస్తుందని, దాని ద్వారా పంట వివరాలు, విస్తీర్ణం నమోదు చేసి బుక్ చేసుకోవాలని తెలిపారు. బుకింగ్ పూర్తయిన తర్వాత రైతు మొబైల్ కు ఒక ఐడీ వస్తుందని, ఆ ఐడీని సంబంధిత డీలర్ కు చూపించి నిర్ణీత సమయంలో యూరియా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, రైతులు పాల్గొన్నారు.

# 23న గద్వాలకు గవర్నర్ రాక



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిసెంబర్ 23, 2025 (మంగళవారం) రోజున జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గవర్నర్ మంగళవారం ఉదయం 11:30 గంటలకు అలంపూర్ శ్రీ జోగులాంబ దేవి ఆలయానికి చేరుకొని,అష్టాదశ శక్తిపీఠాలలో 5వ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ అమ్మవారిని, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు. అనంతరం గవర్నర్ మంగళవారం మధ్యాహ్నం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని, జిల్లా యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా నుండి రాష్ట్ర,జాతీయ స్థాయిలలో అవార్డులు పొందిన ప్రముఖ రచయితలు, కళాకారులు, మేధావులతో పరస్పర సంభాషణ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారని తెలిపారు.



# నందిన్నె ప్రభుత్వ పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలం నందిన్నె జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఒ విజయభాస్కర్ హాజరయ్యారు. న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ, ఆధునిక వంటలను తయారు చేసుకుని వచ్చారు. విద్యార్థుల సృజనాత్మకతను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు సామూహిక చైతన్య భావాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి, ఆనందాన్ని ఇచ్చే వేదికలని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యార్థులు ఈ కార్యక్రమంలో సీఆర్పీ యుగంధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాలకుర్తి మండల నూతన సర్పంచ్ లకు సన్మానం

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**దేవరుప్పల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో నూతన సర్పంచ్‌లకు సన్మానం**

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(నమస్తే ఉదయం): పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం లోని కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి లు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల నూతన సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..




# ముస్తాబవుతున్న పంచాయతీలు

**భవనాలకు రంగులు, మరమ్మతులు**

**కొత్త ఫర్నీచర్, సరికొత్త హంగులు**

**సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రెడీ**

**ఈ నెల 22న సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం..**

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్20(నమస్తే ఉదయం)పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లు ఈనెల 22న పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన సర్పంచ్ లు ఈనెల 22న ఒకే సారి పదవి బాధ్యతలు స్వీకరించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 255 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్తగా ఎన్నికైన సర్పంచులు పంచాయతీ కార్యాలయాలను ముస్తాబు చేయిస్తున్నారు. కొన్నిచోట్ల సొంతంగా ఖర్చులతో పంచాయతీలకు రంగులు వేయిస్తు న్నారు. కొత్తగా తాము పంచాయతీ సర్పంచ్ కుర్చీలో కూర్చునేందుకు ఫర్నిచర్ కూడా ఏర్పాటు చేయిస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి సర్పంచ్ పదవులకు పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమాన్ని అట్టహా సంగా నిర్వహించడానికి ఏ మాత్రం ఖర్చుకు వెన కాడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈనెల 22న సర్పంచ్లు పదవీ బాధ్యతలు స్వీకారాన్ని ఒక వేడుకగా నిర్వహించడా నికి సన్నాహాలు ప్రారంభించారు. చాలాచోట్ల పంచాయతీ కార్యాలయాలకు రంగులు వేయిస్తున్న దృశ్యాలు కనిపిం చాయి. పంచాయతీలో సర్పంచ్ కుర్చీతో పాటు, వార్డు సభ్యులకు ప్రత్యేకంగా ఫర్నిచర్ ఏర్పాటు చేయిస్తున్నారు.

# సర్పంచ్‌లకు సమస్యల స్వాగతం

**పల్లె పోరులో ఎన్నికైనవారు 90శాతం కొత్తవారే**

**గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు**

**పంచాయతీ ఖాతాల్లో ఖజానా ఖాళీ**

**నూతన సర్పంచులపైనే కోటి ఆశలు**




గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్20 (నమస్తే ఉదయం) పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాల్లో సర్పంచ్ పదవి బాధ్యతాయుతమైంది. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ప్రభుత్వం 1959లో జిల్లా, బ్లాక్, గ్రామ పంచాయత్ అనే మూడంచెల పంచాయత్‌రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా వనరుల వినియోగం, శాశ్వాతమైన పరిపాలన అమలుకు యంత్రాంగం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గ్రామీణుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ఏర్పాటైన పంచాయతీరాజ్ వ్యవస్థ రానురాను గాడి తప్పుతోంది. కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు ఈ నెల 22న పదవి పగ్గాలు చేపట్టనున్నారు. అద్దె భవనాలు, పాత సమస్యలు స్వాగతం పలుకనున్నాయి. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం 70 జీపీలు అద్దె భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, గ్రామాభివృద్ధి కమిటీ భవనాల్లో అరకొర వసతులతో కొనసాగుతున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వం తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. తండాలతోపాటు కొన్ని గ్రామ పంచాయతీలకు గూడు లేకుండా పోయింది. ప్రభుత్వం పలు జీపీలకు నూతన భవనాలను మంజూరు చేసినా నిధుల కొరత కారణంగా అర్ధంతరంగా నిలిచిపోయాయి. సుమారు రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక పల్లెపాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించినా నిధులలేమి సమస్యతో ఇప్పటి వరకు పల్లెబాట పట్టలేదు. దీంతో స్థానిక కార్యదర్శులు ఎలాగోలా నెట్టుకువచ్చారు. కార్యదర్శులు తమకున్న అధికార పరిధిలో పరిపాలన అందించినా ప్రజాప్రతినిధులు లేక ప్రజలు సైతం సమస్యలను భరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులు ఆలస్యమైనా పాలకవర్గాలు ఉంటే సర్పంచ్, వార్డు సభ్యులు తమ పలుకుబడిని ఉపయోగించి ప్రజల కనీస అవసరాలైన తాగునీరు, వీధిదీపాలు, మురుగుకాల్వలను శుభ్రం చేయించే పరిస్థితి ఉండేది. జిల్లా అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు స్థానిక సమస్యలు వివరించి అదనపు నిధులు రాబట్టేందుకు పాలకవర్గాలు ప్రయత్నించేవారు. 22వ తేదీన సర్పంచ్‌లు బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో పల్లె పాలనలో గాడిలో పడనున్నది.

**సవాళ్లే అధికం**

గ్రామ పంచాయతీలను రెండేళ్లుగా నిధుల కొరత వేధిస్తోంది. ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో నిధులు అందుబాటులో లేవు. రెండుళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాకపోవడంతో పల్లెల్లో పాలన పడకేసింది. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేకీ, వీధిదీపాలు, తాగు నీటి, తదితర సమస్యల పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో పాఠశాలలు శిథిలావస్థలో ఉండడం, టాయిలెట్స్ లేకపోవడం, సరైన బెంచీలు, కరెంట్ లేక చాలాచోట్ల ఇబ్బందులున్నాయి. గత ప్రభుత్వంలో మన ఊరు%-% మన బడి పథకం కింద మరమ్మతులు చేసినా ఆశించిన స్థాయిలో పూర్తి కాలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేపట్టారు. కొత్త సర్పంచులు వాటిపై శ్రద్ధపెట్టి పనులు పూర్తి చేయాల్సిన అవసరముంది. అలాగే గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తదితర సమస్యలపై చర్యలు తీసుకోవాలి.

# మహిళలు చిన్నారుల రక్షణ డబ్ల్యూ సీఎస్ డబ్ల్యూ ధ్యేయం

శేరిలింగంపల్లి : డిశంబర్ 20, (నమస్తే ఉదయం) మహిళలు చిన్నారుల భద్రతకు సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు డీసీపీ సృజన తెలిపారు. విమెన్ అండ్ చైల్డ్ విభాగం పర్యవేక్షణలో వారం రోజులు నిర్వహించిన ప్రతేక డ్రైవ్ వివరాలను డీసీపీ వివరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఆరుగురు సెక్స్ వర్కర్లు 11 మంది ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. 2 పిటా కేసులు నమోదు చేశామని ఆరుగురు బాధితులను రక్షించడం జరిగిందని. ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు అమె చెప్పారు. షీ టీం బృందాలు గడచిన వారం రోజులు 137 డెకాయ్ ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో



ప్రభుత్వ పాఠశాలలో ఉమెన్ అండ్ చైల్డ్ వింగ్ అవగహన కార్యక్రమం

అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 66 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. మహిళల నుండి అందిన 23 ఫిర్యాదులను స్వీకరించామని ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్ సీడిఇడబ్ల్యు కేంద్రాలు భార్యాభర్తల వివాదాల పరిష్కారంలో 22 కుటుంబాలను తిరిగి కలిపి వారి జీవితాల్లో కొత్త వెలుగులను నింపామన్నారు. సైబరాబాద్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ షీ టీం బృందాలు ఈ వారంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా మొత్తం 7229 మంది పాల్గొన్నారు. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా బాలల అక్రమ రవాణా బాల్య వివాహాలు బాల కార్మికులు వేధింపులు సామాజిక మాధ్యమాల్లో వేధింపులు సైబర్ బెదిరింపులు సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, నేరాలు 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసినట్లు డీసీబీ సృజన వివరించారు.


ఎల్ బి స్టేడియం లో జరిగిన ప్రభుత్వ క్రిస్మస్ వేడుకలకు వెళ్తున్న చింతల్మెట్ బెతస్త మిషన్ గాస్పెల్ చర్చ్ సభ్యులు

## ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ప్రభుత్వ క్రిస్మస్ వేడుకలకు బయలుదేరి వెళ్లిన క్రైస్తవులు

బుద్వేల్ ,డిసెంబరు 20 ( నమస్తే ఉదయం) : ప్రభుత్వ పరంగా శనివారం సాయంత్రం ఎల్బీ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రిస్మస్ వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి ఏడు బస్సులలో క్రైస్తవులు బయలుదేరి వెళ్లారు. చింతల్మెట్ బెథెస్ట్రా మిషన్ గాస్పెల్ చర్చి, ఉప్పర్ పల్లి రాక్ చర్చి, దుర్గానరగ్ ఎలోహిమ్ గాస్పెల్ చర్చి, ఆనంద్ నగర్ షాలేమ్ ప్రార్ధన మందిరం, శివరాంపల్లి చర్చి, హైదర్ గూడ అగాపే గాస్పెల్ చర్చి, శాస్త్రీపురం లోని కర్మేల్ ప్రార్ధన మందిరం, బుద్వేల్ హెబ్రోన్ చర్చిల పాస్టర్లు రెవరెండ్ కె నతానియేల్, రెవరెండ్ కె సుందర్పాల్, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, పాస్టర్ బటు శ్రీకాంత్, పాస్టర్ సోమారు రాజ్కుమార్, రెవరెండ్ థామస్ కురియన్, రెవరెండ్ జాన్, పాస్టర్ దినకర్ ల ఆధ్వర్యంలో ఆ సంఘాల నుంచి వందల సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు క్రిస్మస్ వేడుకలకు వెళ్లారు.



దుర్గా నగర్ ఏలోహిం చర్చ్ సభ్యులు



## అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,డిసెంబర్ 20 (నమస్తే ఉదయం): అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైనా ఉండాలని ప్రార్ధించినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీలో శనివారం ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తోపాటు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రకాష్ చారి తదితరులున్నారు



## నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్ చెరు ఎమ్మెల్యే

పటాన్ చెరు, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం): పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రజలకు సంక్షేమం, మరియు ఆర్థిక అభ్యున్నతి లక్ష్య సాధనగా పనిచేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్ పూర్,ఇంద్రేశం,జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా నూతన మున్సిపాలిటీలకు ప్రభుత్వం అందించే నిధులతో పాటు ఆయా మున్సిపాలిటీ పరిధిలోగల పరిశ్రమల సహాయసహకారాలు తీసుకుని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పనులు ప్రారంభించామని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పలు కార్యక్రమాలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో విలీనమైన ప్రతి గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్లు తిరుపతి, వెంకట్రామయ్య, జ్యోతి రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, పంచాయతీరాజ్ డిఇ సురేష్ , నరసింహ రాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## విజ్ఞానం పెంపొందించుకునేందుకే సైన్స్ ఫెయిర్

**ఘనంగా సాయి హైస్కూల్ లోసైన్స్ ఫెయిర్**

పటాన్ చెరు, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం): విజ్ఞానం పెంచుకునేందుకు, విషయ పరిజ్ఞానం కోసం సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని సాయి హై స్కూల్ నిర్వాహకులు రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శన, విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆకర్షణగా నిలిచాయి.. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్ ప్రదర్శనకు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పాఠశాల నిర్వాహకులు రమేష్ బాబు మాట్లాడుతూభవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించి ప్రయోజకులు కావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాయి హై స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి:

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**3 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి చెక్కు పంపిణీ**

పటాన్ చెరు, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ కి చెందిన గొల్లపల్లి శ్రీకాంత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో శ్రీకాంత్ వైద్యానికి మూడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ కు ఎమ్మెల్యే ఎల్ఓసి పత్రాలను అందజేశారు.



ర్యాలీలో పాల్గొన్న జాతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు

## స్వచ్ఛ సమాజం సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**భారత వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ.. డాక్టర్ సతీష్ చౌహాన్**

బుద్వేల్,డిసెంబర్20(నమస్తే ఉదయం): భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నవజ్యోతి యూత్ రాజేంద్రనగర్ గ్రౌండ్‌లో ప్లాస్టిక్ వాడడం ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు డాక్టర్ సతీష్ చౌహాన్ తెలిపారు. స్వచ్ఛతను జీవన విధానంగా సమాజం మార్చుకునేందుకు ఉద్యమస్థాయిలో ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్వచ్ఛతపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మన ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు కంకణబద్ధులు కావాలన్నారు. స్వచ్ఛతతో పరిసరాల పరిశుభ్రతతోపాటు ఆరోగ్యం,కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సతీష్ చౌహాన్,సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళారం శ్రీనివాస్‌లు నిర్వహించారు. అనంతరం ప్రజలకు వంద మందికి బ్యాగులు అందించారు.

## నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు. గగన్ పహాడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గగన్ పహాడ్ పారిశ్రామిక వాడ, శివాజీ నగర్ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం: కలెక్టర్ నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (నమస్తే ఉదయం) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733